క్లుప్తంగా

ఆరాధన మహోత్సవం



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని వీరభద్రుడి ఆలయంలో ఆదివారం భోగి పండుగ సందర్భంగా శ్రీ అభినవ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని అర్చకులు, చౌడేశ్వర్, గంగాధర్, రాజ్ కుమార్ నిర్వహించారు. ఆరాధన వేడుకలను ప్రత్యేకంగా చేశారు. నిర్వాహకులు బల్ల భద్రయ్య, కూరుకు ప్రవీణ్, రెడ్డి భాస్కర్ తదితరులు భద్రాకాళి వీరభద్రుడి పూజ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై కొబ్బరికాయలను కొట్టి నైవేద్యాలను సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో శంకర్, మనోహర్, కిరణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అండగా నిలువాలి



ఏటూరునాగారం: ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కమిటీలు మదిగ కుల బంధావులకు ఏ సమస్య వచ్చిన అండగా ఉండాలని మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వావిలాల స్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగల అస్థిత్వం కోసం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ పనిచేయాలన్నారు. అనంతరం మండల ఎంఎస్పీ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆత్కూరి లక్ష్మణ్, మండల అధికార ప్రతినిధిగా కర్నె గోపి ఎన్నికయ్యారు. అలాగే ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడిగా పడిదల సతీష్, మండల అధికార ప్రతినిధిగా మంతెన రాజు, ప్రధాన కార్యదర్శిగా ఎంపెల్లి జాషువా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కర్నె రమేష్, ఆతుకూరి రవీందర్, కర్నె వెంకట్, కర్నె సంపత్, ఆత్కూరి నేతాజీ, వావిలాల చందర్‌రావు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



మంగపేట: మండల కేంద్రంలోని శ్రీ ఉమాచంద్రశేఖరస్వామి ఆలయ ప్రాంగణంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ నూతన కమిటీ ఎన్నికను ఆదివారం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్‌గా కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శిగా మునిగాల రాకేష్, వైస్ చైర్మన్లుగా పుల్లంశెట్టి అజయ్, కస్పా ముకుందం, కార్యదర్శులుగా బండపెల్లి రవిగౌడ్, ఆత్మకూరి సతీష్, కోశాధికారిగా ముప్పారపు రాజు, కొండపర్తి నగేష్, ప్రచార కార్యదర్శులుగా గగ్గూరి మహేష్, ఎండీ ఇంతియాజ్, మీడియా ఇన్‌చార్జ్‌గా గుగ్గిళ్ల సురేష్, సోషల్‌మీడియా ఇన్‌చార్జ్‌గా కర్రి రాంమ్మోహన్, నూతులకంటి రాకేష్, గౌరవ సలహాదారుగా కోలగట్ల నరేష్‌రెడ్డి, చాద మల్లయ్య, ఎండీ గఫార్‌ఖాన్, ఎస్డీ బాబా, కల్లెబోయిన సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఏఎంసీ పాలకవర్గం రద్దు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీని ఆర్‌టీ నం163 ద్వారా రద్దు చేస్తూ వ్యవసాయ సహకార శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి కొత్త పాలకవర్గ నియామకం జరిగేంత వరకు వరంగల్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పాలకుర్తి ప్రసాద్ రావును ఇన్‌చార్జ్‌గా నియమించారు.

ఆశావర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ములుగు రూరల్: పని ఒత్తిడి కారణంగా గుండెపోటుతో మృతి చెందిన ఆశవర్కర్ మందల నిర్మల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆశాల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండబోయిన రవిగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా పెద్దమ్మగడ్డ పరిధి రాయపుర, సుధానగర్ సబ్ సెంటర్‌లో 16 సంవత్సరాలుగా విధులు నిర్వహించిందని అన్నారు. శనివారం విధులు ముగించుకొని ఇంటికి వచ్చి అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తీసుకు వెళ్లిగా గుండె పోటుతో మృతి చెందిందని అన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో కౌటం వారి వీధిలో శ్రీ మల్లికార్జున స్వామి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కౌటం రాజబాబు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధిపై తీసుకోవాల్సిన అంశాలపై సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం సభ్యులు కౌటం సంజీవ్, రాజు, గణేష్, రాజేష్, రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: పద్మశాలి వాడలో..



ఏటూరునాగారంలో..



వాజేడు: ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు, నిర్వాహకులు



ములుగు రూరల్: బహుమతులు ప్రదానం చేస్తున్న సర్పంచ్



వైభవంగా భోగి వేడుకలు

ఏటూరునాగారం: ఏజెన్సీలోని ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లో భోగి పండుగ వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని పద్మశాలి వాడలలో పలువురు గ్రామస్తులు భోగి మంటలను వేశారు. చిన్నారులపై నుంచి కోలలు(కర్రకు నిప్పు అంటించి) తిప్పడం చేశారు. దీనివల్ల ఎలాంటి పీడలు ఉన్నా తొలగిపోతాయని పూర్వీకుల విశ్వాసం. పద్మశాలి వీధిలో లోటపెటల రాజేష్, చెన్న రాంబాబు వారి ఆధ్వర్యంలో తెల్లవారుజామున నాలుగు గంటలకు భోగి మంటలతో శుభాకాంక్షలు పలుకుతున్న ఆడపడుచులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, శ్రీదేవి, లలిత, తరంగణి, మాధవి, నికిత, లికిత, శ్రేయ, సృజన మధు హర్షిత పాపమ్మ కోటమ్మ కేశవులు తదితర పిల్లలు పెద్దలు పాల్గొన్నారు. అలాగే 2వ వార్డులోని గ్రామ పెద్దలు భూమయ్య, ఇర్సవడ్ల నర్సింహరావు, ఇర్సవడ్ల శ్రీకాంత్‌లు భోగిమంటలను ఏర్పాటు చేశారు. దీనికి చిన్న పిల్లల, మహిళలు, పెద్దలు పెద్ద ఎత్తున హాజరై భోగి పాటలు పాడారు.

ఇంటింటా ముగ్గులు

ఏటూరునాగారంలోని ఆడ పడుచులు వారి ఇళ్ల ముందు కల్లాపుచల్లి రంగు రంగుల ముగ్గులు వేశారు. ఆవుపేడతో తయారు చేసిన గొబ్బెమ్మలను ముగ్గు మధ్యలో ఏర్పాటు చేసి రేగుపండ్లు, నవధాన్యాలు, గరిక, పిండికూర వంటి మొక్కలను ఏర్పాటు చేశారు. అలాగే మండల కేంద్రానికి చెందిన ఓ బాలుడు హరిదాసువేషం వేసుకొని రామాలయంలోని అర్చకుడు వద్దకు రాగానే అతడు దక్షిణం చెల్లించారు. అలాగే మరోపలువురి ఇళ్లకు ఆ బాలుడు హరిదాసు వేషంతోనే వెళ్లడంతో పలువురిని ఆకట్టుకుంది.

ములుగు రూరల్: సమాజంలో సంస్కృతీ, సాంప్రదాయాలకు కట్టుబడి పండుగలను నిర్వహించుకోవాలని కాశిందేవిపేట సర్పంచ్ అహ్మద్‌పాషా అన్నారు. కాశిందేవిపేట గ్రామంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గల పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు ఆనందంగా నిర్వహించుకునే పండుగ సంక్రాతి అని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి చేరి తృప్తిగా ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. గ్రామ పెద్దలు గుంటి దేవేందర్, ఎన్నిండ్ల ప్రదీప్, మర్రి సంపత్, విజేందర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అబ్బాపురంలో..

మండలంలోని అబ్బాపురం గ్రామంలో ఆదివారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సర్పంచ్ గండి కల్పన కుమార్ ఆధ్వర్యంలో భోగి వేడుకలను నిర్వహించగా గంగిరెద్దుల ఆటపాటలతో అలరించగా గ్రామస్తులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంక్రాతి పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఆకుతోట చంద్రమౌళి, ఉప సర్పంచ్ నల్లెల్ల ప్రభాకర్, శంకరయ్య, శివశంకర్, ఆనందం, కైరి మొగిలి, ఉపేందర్, ప్రవీణ్, రమేష్, రాజు, చేరాలు, స్వామి, తిరుపతి, సంపత్, గణేష్ , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



వెంకటాపురం(కె): భోగి మంటలు వేసిన గ్రామస్తులు

వెంకటాపురం(కె): మండలంలో ఆదివారం భోగి పండుగ వేడుకలను నిర్వహించారు. ఆదివారం తెల్లవారు జామునే గ్రామాల్లోని యువకులు, పిల్లలు, పెద్దలు లేచి గ్రామ కూడళ్లు, మూల మలుపుల వద్ద భోగి మంటలు వేసుకున్నారు. వీఆర్‌కేపురం గ్రామంలో సర్పంచ్ పూనెం శ్రీదేవి ఆధ్వర్యంలో భోగి మంటలను వేశారు. మండల కేంద్రంలోని శివాపురంలో యవకులు, మహిళలు భోగి మంటలు వేసి భోగి పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి డర్రా దామోదర్ తదితరులు ఉన్నారు.

వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు గ్రామంలో ఆదివారం కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కాఫెడ్ డైరెక్టర్ ఉర్దు రాజు, కామేష్, హనుమంతు, రమాదేవి, స్వరూప, భాస్కర్ ఉన్నారు.

మంగపేట: ఇంటింటా పిండివంటలు సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణాలతో పాటు గ్రామాల్లో అరిసెలు, బొబ్బట్లు, జంతికలు, సకినాలు వివిధ రకాల పిండి వంటల తయారీలో మహిళలు నిమగ్నమయ్యారు. వాడవాడలా పిండి వంటల ఘుమ ఘుమలు నోరూరించాయి. చిన్నారుల పతంగుల ఎగురవేతతో ఏ వీధిలో చూసినా సంక్రాంతి పండుగ కోలాహలం నెలకొంది.

హరిదాసుల సందడి

హరిదాసులు రామాయణ కీర్తనలతో సందడి చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హరినామ కీర్తనలు పాడుతూ ఇంటింటికీ తిరిగారు. హరిదాసుకు మహిళలు, చిన్నారులు బియ్యం, నగదుతో పాటు పిండి వంటలను సమర్పించారు.

– కిటకిట లాడిన వ్యాపార సముదాయాలు

పండుగ సందర్భంగా ప్రజలు నిత్యావసర సరుకులు, గాజులు, దుస్తులు కొనుగోలు చేశారు. దీంతో జిల్లా కేంద్రమైన ములుగు, ఏటూరునాగారం, మంగపేటతో పాటు పలు ప్రాంతాల్లోని వివిధ రకాల వ్యాపార సముదాయాలు జనంతో కిటకిటలాడాయి. పిండి వంటల తయారీకి వివిధ రకాల పప్పులు, బియ్యం పట్టించేందుకు వచ్చిన జనం పిండి గిర్నీల వద్ద గంటలకొద్దీ క్యూలో వేచి ఉన్నారు.



ఏటూరునాగారం: హరిదాసు వేషధారణలో ఉన్న బాలుడికి దక్షిణ వేస్తున్న మహిళ



మంగపేట: హరిదాసుకు బియ్యం పోస్తున్న మహిళ



పిండి వంటలు చేస్తున్న మహిళలు



వెంకటాపురం(కె)లో..



ములుగు రూరల్: అబ్బాపురంలో..



ఏటూరునాగారం: ముగ్గులు వేస్తున్న విద్యార్థిని




ఏటూరునాగారంలో..

రోడ్డు పోశారు.. క్యూరింగ్ మరిచారు!



మట్టి రోడ్డు మీద పోస్తున్న సీసీ

- సీసీ పోసిన మూడు రోజులకే పగుళ్లు
- అడుగున డస్ట్ పోయకుండా మట్టి మీదనే రోడ్డు నిర్మాణం



పగుళ్లు ఏర్పడ్డ సీసీ రోడ్డు

గోవిందరావుపేట: పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తన శాఖ నుంచి రూ.2 కోట్ల 50 లక్షల అభివృద్ధి పనులకు, అంతర్గత సీసీ రోడ్లకు కేటాయించింది. దీంతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యానికి సీసీ రోడ్లు మూడు రోజులకే పగుళ్లు ఏర్పడుతున్నాయి. మూడు రోజుల కిందటే చల్వాయి బస్టాండ్ సమీపంలో నిర్మించిన సీసీ రోడ్డు అప్పుడే పగుళ్లు ఏర్పడుతుండడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. సీసీ రోడ్డు పోసిన ఆరు గంటల తర్వాత క్యూరింగ్ ప్రారంభించాల్సి ఉంటుంది. కాని ఒక్కసారి కూడా వాటర్ పట్టకపోవడంతో సీసీ అంత పగుళ్లు ఏర్పాడ్డాయి. మొదట డస్ట్ పోసి లెవల్ చూసుకున్న తర్వాత సీసీ పోయాలి, కానీ ఈ సీసీ పోస్తున్న కాంట్రాక్టర్ అదేమి పట్టనట్టు మట్టి మీదనే, లెవల్ చూసుకోకుండా పోస్తుండడం, ఇదంతా వర్క్ ఇన్‌స్పెక్టర్ ముందు జరగడం గమనార్హం. ఇది చూసి అక్కడి ప్రజలు కాంట్రాక్టర్‌ను ప్రశ్నిస్తే మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ ఎదురూ బెదిరింపులకు దిగడంతో కాసేపు గోడవకు దారి తీసింది. గోడవ సర్దుమనిగిన తర్వాత కాంట్రాక్ట్ పట్టిన వాళ్లు సీసీ పూర్తి చేసుకోని వెళ్లారు.

ప్రజా సేవకే అంకితం

ఏటూరునాగారం: ప్రజా సేవకే తను అంకితమని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాద్ ఎంపీ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమకారుడిని, కేంద్రం సింగరేణి గనులను ప్రైవేటీకరణ చేయాలనుకున్నప్పుడు కార్మికులతో కలిసి పోరాటం చేసి సింగరేణి గనులను కాపాడుకున్నామన్నారు. కేంద్రం రైతులపై తెచ్చిన నల్ల చట్టాలపై ఢిల్లీలో పోరాడి గెలిచామన్నారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజక వర్గాల నుంచి గిరిజన కమ్యూనిటీకి చెందిన తనకు అవకాశం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి ధనసరి అనసూయ సీతక్క కోరుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ఖలీల్, గౌస్, సత్యానారాయణ, రామనాథం, కోడి గోపాల్, వహీద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ శంకర్‌నాయక్

క్రికెట్ టోర్నీలో మీడియా జట్టు విజయం



విజయం సాధించిన మీడియా జట్టు

ములుగు: జిల్లా కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీలో ములుగు ఎలక్ట్రానిక్ మీడియా జట్టు విజయం సాధించింది. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ మండలంలోని అబ్బాపూర్ పంచాయతీ పరిధి శ్రీరాములపల్లి, ములుగు మీడియా టీం తలపడగా ఘన విజయం సాధించింది. టీం కెప్టెన్ రాజు, వైస్ కెప్టెన్ గాదం దేవేందర్ టీం సభ్యులతో కలిసి గ్రౌండ్‌లో విజయోత్సవ సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ జర్నలిస్టు సుంకరి సంపత్, బోయినపల్లి శ్రీధర్, బిక్కనూరి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



అక్షింతలను పంపిణీ చేస్తున్న భక్తులు

ఏటూరునాగారం: మండలంలోని శివాపురం గ్రామంలో అయోధ్య రామయ్య అక్షింతలను గ్రామంలోని ప్రజలకు పంపిణీ చేసినట్లు సర్పంచ్ వంకా దేవేందర్ ఆదివారం తెలిపారు. డప్పు సప్పులతో గడపగడపకు వెళ్లి అక్షింతలను ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్ వంగపండ్ల రవి యాదవ్, సింగిరెడ్డి శ్రీరాములు, రేగ నర్సక్క, ధనసరి సూర్య, సప్పిడి శ్రీను, కొత్తపెల్లి వెంకన్న, కందడి సమ్మయ్య, కాసర్ల భాస్కర్, భాష బోయిన శ్రీను, ఉర్లగొండ రమేష్, నరాల రవి, తుమ్మల వాసు, కప్పల వెంకన్న, జైపాల్ రెడ్డి సాగర్, జక్కుల రాములు, పన్నాల సాయి రెడ్డి, విశ్వనాథం, బండి నరేష్ రమేష్, మల్యాల రామచందర్, నాగార్జునసాగర్ తదితరులు పాల్గొన్నారు.

రొయ్యూరులో..



అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

మండలంలోని రొయ్యూరు గ్రామంలోని ప్రజలకు అయోధ్య రామయ్య అక్షింతలను అందజేసినట్లు రామాలయ కమిటీ అధ్యక్షుడు కుర్మ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. డప్పుచప్పుళ్లతో గ్రామంలో తిరుగుతూ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం బుచ్చయ్య, కూనూరు రాజేష్, కొండగొర్ల పోశయ్య, కొండగొర్ల తిరుపతి, పెద్ద కృష్ణయ్య, మేషబోయిన పోతరాజు, ములకల శ్రీనివాస్, అల్లంల మహేష్, జాడి లక్ష్మీనారాయణ, నిమ్మల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసకావొద్దు



మాట్లాడుతున్న ఎస్సై రమేష్

వాజేడు: మత్తు పదార్థాలకు ప్రజలు మత్తు పదార్థాలకు బానిసకావొద్దని పేరూరు ఎస్సై రమేష్ అన్నారు. మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామంలో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు. అలాగే మైనారిటీలను పిల్లలను పనిలో పెట్టుకోవద్దన్నారు. రైతులు ఛత్తీస్‌గఢ్ నుంచి కూలీలను తీసుకు వస్తున్నారని వారిలో చిన్న పిల్లల్లు లేకుండా చూసుకోవాలన్నారు.

నేడు హేమాచలుడి వరపూజ మహోత్సవం



ముస్తాబైన సంక్రాంతి మండపం



మల్లూరు జాతరకు బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ముకుందం, కంట్రోలర్ శంకర్

- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- ముస్తాబవుతున్న మండపాలు

మంగపేట : మండల పరిధిలోని మల్లూరులో నేటి జాతర నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా నేడు సోమవారం రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్ల ప్రవరా వరపూజ మహోత్సవం(పెళ్లిచూపులు) కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం సాయంత్రం వరకు జాతర జరగనుంది. వరపూజ మహోత్సవం, జాతరను నిర్వహించేందుకు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రావణం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వరపూజ మహోత్సవం కార్యక్రమ క్రతువును ఆగమశాస్త్రం ప్రకారం వేదపడితుల బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు. దేవతామూర్తుల వరపూజ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక మండపం ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే సంక్రాంతి మండపాన్ని ప్రత్యేక రంగులతో అలంకరించారు. గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వరస్వామి ఆలయం నుంచి మండపం వరకు రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ బల్బులతో అలంకరించారు.

భక్తులకు బస్సు సౌకర్యం

వరపూజ మహోత్సవానికి హనుమకొండ నుంచి మల్లూరు వరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసును హేమాచల క్షేత్రం రెనోవేషన్ కమిటీ చైర్మన్ నూతులకంటి ముకుందం, కంట్రోలర్ శంకర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులతో పాటు హనుమకొండ నుంచి నేరుగా మల్లూరు చేరుకునేందుకు మూడు రోజుల పాటు బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

చిన్నారులకు భోగిపండ్లు

మంగపేట: తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భోగి పండ్ల వేడుకను ఆదివారం నిర్వహించారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా ముఖ్యమైన వేడుక భోగిపండ్ల సంబురం ఒకటి. సంక్రాంతి సంబురాలలో మొదటి రోజు భోగి పండుగ సందర్భంగా సాయంత్రం వారి వారి ఇళ్లలో ఘనంగా నిర్వహించుకున్నారు. 05 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు సాయంత్రం తలంటు స్నానం చేయించి కొత్తదుస్తులతో అలంకరించారు. ఆయా కుటుంబీకుల బంధువులు, ఇరుగు పొరుగు వారి పెద్దలను బొమ్మగిపండ్ల వేడుకకు ఆహ్వానించారు. వారితో చిన్నారులకు హారతి ఇచ్చి దిష్టి తీయించి గుప్పెడు రేగుపండ్లు, చిల్లరనాణేలు, బంతి పూల రెమ్మలను తల మీద పోయించారు. చిన్నారులకు బోగి పండ్లు పోయడం వలన చిన్నారులకు నరదిష్టి, గ్రహపీడ నివారణ కలుగుతుందని నమ్మకం. తలపై రేగుపళ్లను పోయడం వలన శ్రీమన్నారాయణుడి దివ్య ఆశీస్సులు లభిస్తాయని, చెడు దృష్టి తొలిగి పోతుందని భావిస్తారు.



చిన్నారికి భోగిపండ్లు పోస్తున్న మహిళలు